

హుస్నాబాద్‌లోని ఒకటోవార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న తదితరులు

# బీఆర్ఎస్‌ను గెలిపించండి

- మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న
- 1,5,8,12వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 7: గడపగడపకూ సంక్షేమ పథకాలు అందించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితా వెంకన్న కోరారు. పట్టణంలోని 1,5,8,12వ వార్డుల్లో కౌన్సిలర్లు కొంకట నళినీదేవి, పెరుక భాగ్యారెడ్డి, గూళ్ల రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెనకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌ను భారీమెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కౌన్సిలర్ వాల సుప్రజ, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, బీఆర్ఎస్ నాయకులు కొంకట రవీందర్, పూదరి రవీందర్, బండి పుష్ప, ఇంద్రాల సారయ్య, లక్ష్మణ్‌నాయక్, బొల్లి శ్రీనివాస్, బొల్లం నవీన్, యాటకార్ల స్వరూప, భాషవేని రాజయ్య, విజయభాస్కర్, మధుకర్, ప్రేమ్, చిరంజీవి, శ్రీనివాస్, రాజు, దేవేందర్, బాలయ్య, రజిత, సుధ, భారతి పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటేయండి

హుస్నాబాద్ రూరల్, నవంబర్ 7 : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ లకావత్ మానస, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజనీ అన్నారు. మంగళవారం మండలంలోని తోటపల్లి, వంగరామయ్యపల్లి, మీర్జాపూర్ గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క ఇంటికీ అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం బంగారు తెలంగాణగా మారిందన్నారు. గత ప్రభుత్వాల పాలనలో కరెంట్ కష్టాలు చూసిన ప్రతిఒక్కరూ గుర్తుంచుకొని 24 గంటల విద్యుత్ అందిస్తున్న కారు గుర్తుకే ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తరాల లత, వంగ విజయలక్ష్మి, పోలవేని లత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామ్‌రెడ్డి, నాయకులు పొన్నబోయిన శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.



హుస్నాబాద్ రూరల్ : తోటపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీపీ, ఏఎంసీ చైర్మన్ తదితరులు

## నేడు నామినేషన్ వేయనున్న

# ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

### హుస్నాబాద్‌లో భారీ ర్యాలీ



హుస్నాబాద్, నవంబర్ 7: హుస్నాబాద్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ బుధవారం తన నామినేషన్ దాఖలు చేయనున్నారు. మధ్యాహ్నం 12.30గంటలకు హుస్నాబాద్‌లోని ఐవోసీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేయనున్నారు. ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించాలని, ఈ ర్యాలీకి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 2014, 2018ఎన్నికల్లో లాగానే ఈసారి కూడా తన సెంటిమెంట్‌ను కొనసాగిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. నియోజకవర్గంలోని సైదాపూర్ మండలం ఎలబోతారంకు చెందిన ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మేనమామ వేముగంటి భాస్కర్‌రావు ప్రపోజర్‌గా నామినేషన్‌పై మొదటి సంతకం తీసుకోనున్నారు. అనంతరం తమ స్వగ్రామం హుజూరాబాద్ మండలం సింగాపురంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. హుస్నాబాద్‌లోని శ్రీరేణుకాఎల్లమ్మ దేవాలయంలోనూ పూజల అనంతరం ర్యాలీలో పాల్గొని, ఐవోసీ భవనానికి చేరుకుంటారు. ఇందుకు పార్టీ క్యాడర్ భారీ ఏర్పాట్లు చేస్తున్నది.

# సీపీ పేరుతో సైబర్ నేరాలు

- నమ్మి డబ్బులు పంపించి మోసపోవద్దు
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత



సిద్దిపేట అర్బన్, నవంబర్ 7 : తన పేరు మీద ఫేక్ ఐడీ క్రియేట్ చేసి డబ్బులు అవసరం ఉన్నాయని మెసేజ్‌లు పంపిస్తున్నారని, ఎవరూ కూడా అలాంటి మెసేజ్‌లకు రెస్పాండ్ కావద్దని సీపీ శ్వేత తెలిపారు. శ్వేత పేరు మీద 993494 1611సెల్ నెంబర్‌పై ఫేక్ ఐడీ క్రియేట్ చేసి డబ్బులు అత్యవసరంగా ఉన్నాయని రూ.30వేలు పంపిచాలని, తిరిగి గంటలోపు పంపిస్తామని గుర్తుతెలియని సైబర్ నేరగాళ్లు సర్క్యులేట్ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు ఫేక్ ఐడీ వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా సర్క్యులేట్ అవుతున్నందున ఎవరూ కూడా నమ్మవద్దని, నమ్మి డబ్బులు పంపించి మోసపోవద్దని సీపీ తెలిపారు. గుర్తుతెలియని నెంబర్ల నుంచి ఎవరికైనా మెసేజ్ వచ్చి డబ్బులు అడిగితే ముందుగా నిర్ధారించుకోకుండా డబ్బులు పంపవద్దన్నారు.



పెద్దతండా పరిధిలో కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న గిరిజన నాయకులు

# జోరుగా ప్రచారం

- ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి

అక్కన్నపేట, నవంబర్ 7: మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎంపీపీ మాలోత్ లక్ష్మీబీలూనాయక్, జడ్పీటీసీ భూక్యా మంగ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు ఇంటింటికీ వెళ్లి అభ్యర్థిస్తున్నారు. మంగళవారం మండలంలోని గుబ్బడి, కేశనాయక్‌తండా, కుందన్‌వానిపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాసర్ల అశోక్‌బాబు, పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు వెల్ది శోభారాణి, మాజీ జడ్పీటీసీ మాలోత్ బీలూనాయక్, రామచంద్రం, గిరిజన యువ నేతలు గుగులోత్ తిరుపతినాయక్, రాజునాయక్, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు

### కోహెడలో ఇంటింటి ప్రచారం

కోహెడ, నవంబర్ 7: మండలంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు ప్రచారం నిర్వహించి, నాయీబ్రాహ్మణుల సంఘ భవనంలో సమావేశమయ్యారు. నాయీబ్రాహ్మణులు బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు. బస్వాపూర్‌లో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొక్కుల సురేశ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తంగళ్లపల్లిలో మాజీ సర్పంచ్ పాము శ్రీకాంత్ ఇంటింటి ప్రచారం చేయగా, గుండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ సుతారి కనుకయ్య ప్రచారం నిర్వహించి ఓట్లు అడిగారు. గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



కోహెడలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

## సిద్దిపేట నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా మెరుగు మహేశ్



సిద్దిపేట, నవంబర్ 7 : సిద్దిపేట నియోజకవర్గ విద్యార్థి, యువత ఎన్నికల సమన్వయకర్తగా మెరుగు మహేశ్‌ను, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నవీన్‌గౌడ్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడిగా రెడ్డి యాదగిరి ముదిరాజ్‌ను మంత్రి హరీశ్‌రావు నియమించారు. పార్టీ, విద్యార్థి, యువత బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ కోసం పోరాటం చేసిన వ్యక్తి లక్ష్మీనారాయణ ముదిరాజ్

సిద్దిపేట అర్బన్, నవంబర్ 7: 1969 ఉద్యమంలో తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప ఉద్యమకారుడు నెల్లి లక్ష్మీనారాయణ ముదిరాజ్ అని సిద్దిపేట ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. సిద్దిపేట పట్టణంలోని రంగధాంపల్లి అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం హైదరాబాద్ మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే నెల్లి లక్ష్మీనారాయణ ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి మేయర్ పదవిని సైతం పక్కనబెట్టి తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప ఉద్యమకారుడు లక్ష్మీనారాయణ ముదిరాజ్ అన్నారు. కార్యక్రమంలో పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మిద్దె రవి ముదిరాజ్, ఇతర ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి మాటిండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేశ్ సస్పెన్షన్

నారాయణరావుపేట, నవంబర్ 7: మండలంలోని మాటిండ్ల బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శేఖర్‌రావు పేట గ్రామానికి చెందిన మునిగల రాజేశ్‌ను పార్టీ నుంచి సస్పెన్షన్ చేస్తున్నట్లు పార్టీ అధ్యక్షుడు కోనయ్య గారి ఎల్లయ్య తెలిపారు. కొన్నిరోజులుగా పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తూ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. మంత్రి హరీశ్‌రావు మేరకు ఆదేశాల మేరకు రాజేశ్‌ను పార్టీ నుంచి సస్పెన్షన్ చేస్తున్నట్లు ప్రకటించారు.

## ఆలయ పునర్నిర్మాణానికి రూ.50,116విరాళం



విరాళం అందజేస్తున్న శ్రీవినాయక పౌల్ట్రీ ఫామ్ భాగస్వాములు

కోహెడ, నవంబర్ 7 : మండలంలోని గోట్లమిట్ట గ్రామంలో శ్రీవరసిద్ధ లింగేశ్వరస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి శ్రీవినాయక పౌల్ట్రీఫామ్స్ భాగస్వాములు అన్నాడి పద్మ పురుషోత్తంరెడ్డి, అన్నాడి రజితాగోపాల్‌రెడ్డి, గుర్రాల కవితాఇంద్రసేనారెడ్డి రూ.50,116 విరాళం అందజేశారు. ఆలయ శాశ్వత సభ్యత్వం కింద మంగళవారం ఆలయ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో చైర్మన్ చింతలపల్లి ప్రతాపరెడ్డి, సర్పంచ్ బొలుమల్ల చంద్రయ్య, ఏఎంసీ డైరెక్టర్ తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు లింగారెడ్డి, తిరుపతిరెడ్డి, మహేంద్రాచారి పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి తరలిన నాయకులు

సిద్దిపేట రూరల్, నవంబర్ 7 : గజ్వేల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన జిల్లా ఎరుకల ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని పలు గ్రామాల నాయకులు మంగళవారం తరలివెళ్లారు. ఎరుకల అభివృద్ధికి బీఆర్ఎస్ చేపడుతున్న పథకాలను గుర్తు చేసుకున్నారు. ఎరుకల సాధికారతకు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు అండగా ఉంటామని తెలిపారు.



సిద్దిపేట రూరల్ : ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్తున్న నాయకులు